సాక్షి



# రెండో దశ పూర్తితో మంచి నెట్‌వర్క్‌గా మెట్రో

- మెట్రో మొదటి, రెండో దశకు కనెక్టివిటీ ఉంటుంది
- నాలుగేళ్లలో రెండో దశ పూర్తి
- క్రమశిక్షణ పాటిస్తే రద్దీ సమస్యకు పరిష్కారం
- జేబీఎస్– శామీర్‌పేట మార్గంపై సీఎం ఆదేశాలతో కసరత్తు
- అన్ని మెట్రో స్టేషన్లలో ఉచిత పార్కింగ్ సదుపాయం సాధ్యం కాదు

**'మీతో సాక్షి' కార్యక్రమంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**

02/12/2024 | Hyderabad (Hyderabad) | Page : 1
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# రెండో దశ పూర్తితో మంచి నెట్‌వర్క్‌గా మెట్రో

## మెట్రో మొదటి, రెండో దశకు కనెక్టివిటీ ఉంటుంది

- నాలుగేళ్లలో రెండో దశ పూర్తి
- క్రమశిక్షణ పాటిస్తే రద్దీ సమస్యకు పరిష్కారం
- జేబీఎస్–శామీర్‌పేట మార్గంపై సీఎం ఆదేశాలతో కసరత్తు
- అన్ని మెట్రో స్టేషన్లలో ఉచిత పార్కింగ్ సదుపాయం సాధ్యం కాదు
- 'మీతోసాక్షి' కార్యక్రమంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: 'ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమ స్యలు, వాతావరణ కాలుష్య ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఈ ప్రమాదాల నివారణకు ఏకైక మార్గం ప్రజారవాణా వ్యవస్థను వీలైనంతగా పటిష్ట పరచడమే. మెట్రో వ్యవస్థ రెండవదశలో మరో 5 కారిడార్లు, మరో 76 కి.మీ.విస్తరించుకొని చక్కటి నెట్‌వర్క్‌గా ఏర్పడబోతుంది. నగర అభివృద్ధి అన్నివైపులా జరిగేలా చూడాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ఆశయం' అని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఆర్‌ఎల్) ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. 'మీతో సాక్షి' కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన 'మన నగరం–మన మెట్రో'కు పాఠకులు, ప్రయాణికుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. సమస్యలు, సలహాలు, ఫిర్యాదులపైన ఎన్వీఎస్‌రెడ్డి స్పందించారు. ఆయా సమస్యలకు పరిష్కారాలను సూచించారు.

- నాగోల్ మెట్రోస్టేషన్‌లో వాహనాల పార్కింగ్ ఫీజులు మెట్రో చార్జీల కంటే ఎక్కువగా ఉన్నాయి. షెడ్డు సదుపాయం లేదు. వాహనాలకు ఎలాంటి భద్రత లేదు. అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాలి.
- దండు రజినీకాంత్, అవినాష్, చేవెళ్ల ప్రభాకర్, రాజ్‌కుమార్‌రెడ్డి చిర్రా, బసవయ్య జాల్ది, శ్రీనాథ్, ప్రశాంత్‌కుమార్, వేణుగోపాల్

**మెట్రో రైల్ ఎండీ:** నాగోల్–మియాపూర్, మెట్రో స్టేషన్లలో ఉన్న పార్కింగ్ చార్జీలు జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ చార్జీలతో సమానంగానే ఉన్నాయి. రైల్వే పార్కింగ్ చార్జీల కంటే తక్కువ. మంచినీటి వసతి, టాయిలెట్ సౌకర్యాలు, సెక్యూరిటీ కోసం సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశాం, 24/7 పద్ధతిలో పార్కింగ్ సదుపాయం ఉంది. అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించడం సాధ్యం కాదు.



సీనియర్ సిటిజన్లకు మెట్రో రైళ్లు ఏ మాత్రం సౌకర్యంగా లేవు
– ఎస్.శ్రీనివాస్


**ఎండీ:** సీనియర్ సిటిజన్లకు మెట్రోలో ప్రత్యేక సీట్లు కేటాయించాం. కానీ కొందరు యువకులు ఈ సీట్లలో కూర్చొని పెద్దవారికి ఇబ్బంది కలిగిస్తున్నారు. తరచూ తనిఖీలు చేసి ఫైన్‌లు వేస్తున్నాం. నడవలేని వృద్ధుల కోసం మెట్రోస్టేషన్లలో వీల్‌చైర్ సౌకర్యం కూడా ఉంది. ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే 04023332555 నంబరుకు కాల్ చేయొచ్చు.

సర్...దివ్యాంగులకు ఒక కోచ్ ఉంది. కానీ దివ్యాంగులు రైల్ వరకు ఎలా వెళ్లాలి. లిఫ్ట్, ఎస్కలేటర్ వరకు వెళ్లాలంటే మెట్లు ఎక్కాల్సి వస్తుంది. ఇది చాలా కష్టంగా ఉంది. ర్యాంప్, వీల్‌చైర్ వంటి సదుపాయాలు కల్పించగలరని మనవి.
– టి.శ్రీనివాసాచార్యులు

**ఎండీ:** దివ్యాంగుల కోసం స్టేషన్లలో వీల్‌చైర్ పెట్టే విధంగా లిఫ్ట్‌లను డిజైన్ చేసి ర్యాంప్‌లను కూడా ఏర్పాటు చేశాం. అంధుల కోసం లిఫ్ట్‌లలో బ్రెయిలీ లిపి వాడాం. మీకు తగు సాయం చేయడానికి మా సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే 04023332555 నంబరుకు కాల్ చేయొచ్చు.

సర్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు మెట్రో పొడిగింపుపై వాస్తవాలు చెప్పండి. మేం కార్లు, ఇతర వాహనాల్లో వచ్చి శామీర్‌పేట్ వద్ద పార్క్ చేసుకొని మెట్రోలో ఎక్కడికైనా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. – రమేష్‌కుమార్, శ్రీరామోజు

**ఎండీ:** మీరు చెప్పిన రూట్‌లో భారీగా డిఫెన్స్ ఆస్తుల సేకరణ, రైట్ ఆఫ్ వే అనుకూలత వంటి సమస్యల వల్ల ఈ మార్గాన్ని రెండోదశ మెట్రోలో చేర్చడం వీలు కాలేదు. అయినా ఈ మార్గంలో వీలయినంత త్వరగా మెట్రో రైలు ప్రతిపాదనలపై కసరత్తు చేయాలని సీఎం ఆదేశించారు.



మెట్రో వేళలను పొడిగించే అవకాశం ఉందా. నగరంలో నైట్‌లైఫ్ పెరిగి ప్రయాణికుల రాకపోకలు 24 గంటల పాటు ఉంటున్నాయి – సాగంటి శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్

**ఎండీ:** మెట్రోలో కేవలం ఒకేలైన్ ఉండడం వల్ల రోజువారీ నిర్వహణకు కనీసం 4 గంటల విరామం కావాలి. రాత్రి 12 నుంచి తెల్లవారుజాము 4 గంటలవరకు ఈ సమయం లభిస్తుంది. ఉదయం 4 నుంచి 6 గంటల వరకు సిస్టమ్స్, ట్రాక్‌లను సన్నద్ధం చేయాలి. అందువల్ల దేశంలో ఎక్కడా మెట్రో రైలు రాకపోకలు 24 గంటల పాటు ఉండవు.



పాఠకుల ప్రశ్నలు పరిశీలిస్తూ సమాధానాలు చెబుతున్న ఎన్వీఎస్‌రెడ్డి

మెట్రోల్లో రద్దీ బాగా పెరిగింది. అదనపు బోగీలను ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది. ఈ దిశగా చర్యలు తీసుకోండి సర్.
– శిరీష

**ఎండీ:** ప్రయాణికుల సౌకర్యం కోసం రైళ్లు పెంచాలని ఇప్పటికే ఎల్‌అండ్‌టీని కోరాం. మెట్రో రైళ్లలో రద్దీ అనేది విశ్వవ్యాప్తంగా ఉండే సమస్య. ప్రయాణికులంతా ఎక్కువగా రైలు ప్రవేశ ద్వారాల వద్ద గుమిగూడడం వల్ల ఇది మరింత పెద్దదవుతుంది. లగేజీ బ్యాగ్‌లను కాళ్ల దగ్గర పెట్టుకోవడం, రైళ్లలో ఖాళీ ప్రదేశాల్లోకి, వెస్టిబ్యూల్ ఏరియాలోకి జరగడం వంటి క్రమశిక్షణ చర్యలను పాటిస్తే ఈ సమస్యకు కొంత వరకు పరిష్కారం లభిస్తుంది.

మెట్రో రెండోదశ ఎప్పటి వరకు పూర్తవుతుంది – శ్రీనివాస్

**ఎండీ:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహించే మెట్రో రెండో దశపై డీపీఆర్, ఇతర డాక్యుమెంట్లు కేంద్రానికి అందజేశాం. అనుమతి లభించగానే పనులు ప్రారంభించి నాలుగేళ్లలో పూర్తి చేస్తాం.

మెట్రో మొదటిదశ రైళ్లకు రెండోదశ రైళ్లకు కనెక్టివిటీ ఉంటుందా? అమీర్‌పేటలో బయలుదేరి నేరుగా ఎయిర్‌పోర్టుకు వెళ్లొచ్చా.. లేక నాగోల్‌లో మారాల్సి ఉంటుందా? ఒకవేళ అలా మారాల్సి వస్తే లగేజీతో వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంటుంది కదా. – కె.వెంకటేశ్వర్లు

**ఎండీ:** మెట్రో మొదటి దశ, రెండో దశకు కనెక్టివిటీ ఉంటుంది. అమీర్‌పేట, పరేడ్ గ్రౌండ్స్, ఎంజీబీఎస్ తరహాలో ఎయిర్‌పోర్టు మెట్రోజంక్షన్ స్టేషన్‌లైన నాగోల్, ఎల్‌బీనగర్, చాంద్రాయణగుట్టలలో ఎయిర్‌పోర్టుకు వెళ్లే మెట్రో రైలు ఎక్కాల్సి ఉంటుంది. లగేజీతో ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికుల అవసరాల దృష్ట్యా ట్రైన్ మార్పిడికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తాం.